RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com   అక్షరనిజం నగరనిజం   తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 64 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 27 మంగళవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## నిరంజనమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



కొల్లాపూర్ మే 26 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పెద్దకొత్తపల్లి మండలం దేదినేనిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి గిరి మాతృమూర్తి నిరంజనమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ఆలోచన విధానమే మన ఎదుగుదలకు పునాది

- లీడ్ ఇండియా ప్రోగ్రాంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి





మహేశ్వరం, మే 26, (నగరనిజం) :మన ఆలోచన విధానంతోనే మన ఎదుగుదలలో మార్పు కనిపిస్తుందని మాజి శాసనసభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల శ్రీ గాయత్రి యోగ ఆశ్రమంలో రెండు రోజులపాటు లీడ్ ఇండియా ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు కేఎల్ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ నైపుణ్యాలను వెలికి తీయడానికి లీడ్ ఇండియా టీం ఎంతో కృషి చేస్తుందని ఆయన కొనియాడారు. సమాజం తల్లిదండ్రులను గౌరవిస్తూ వ్యక్తిగతంగా ఉన్నతంగా ఎలా బతకాలనే అంశాలపై శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు. గొప్ప ఆలోచనలతో పాటు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ముందుకెళ్తే కచ్చితంగా మార్పు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి వచ్చిన చిన్నారులకు పలు అంశాలపై విద్యార్థులకు బోధించారు. వారితో కలిసి ఫోటోలు దిగి విద్యార్థులను అలరించారు. అనంతరం యోగ ఆశ్రమం సిబ్బంది కేఎల్ఆర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## దుబ్బచర్ల మాజీ సర్పంచ్ వెంకటరాములు మృతి

- మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి





మహేశ్వరం, మే 26, (నగరనిజం) :మహేశ్వరం మండల పరిధిలోని దుబ్బచర్ల గ్రామా మాజీ సర్పంచ్ నేనవత్ వెంకట రాములు నాయక్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెంటనే దుబ్బచర్ల గ్రామానికి చేరుకొని కీర్తిశేషులు నేనావత్ వెంకటరాముల నాయక్ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రాగాడ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని నేనావత్ వెంకట్ రాముల నాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## ఏపీలో డబల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధిలో అద్భుతాలు

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్



న్యూఢిల్లీ, మే, 26, (నగరనిజం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో జనసేన టిడిపి బిజెపి కూటమి ప్రభుత్వం వల్ల అభివృద్ధిలో అద్భుతాలు జరుగుతున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ అన్నారు 27 28 29 మే కడపలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతం కావాలని ఈ సమావేశాల్లో రాష్ట్రం అభివృద్ధి కోసం గతంలో అనేక అద్భుతమైన పథకాలు పనులు చేసిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాలు ఈ మహానాడు కార్యక్రమంలో కూడా మంచి మంచి ఆలోచనలు తీర్మానంలో పెట్టి రాష్ట్ర అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందడుగు వేయించే పని చేపట్టాలని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మహానాడు శుభాకాంక్షలు తెలియజేశారు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారకరామారావు గారు మాజీ ముఖ్యమంత్రి వర్యులు దేశంలోనే అనేక సంస్కరణలు తీసుకొచ్చి పేదవాడి కోసం పనిచేసిన పార్టీగా మహిళా పక్షపాతిగా దేశంలో రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చిన నేతగా తెలుగువాడికి గుర్తింపు తెచ్చిన తెలుగు మహానీయుల ఎన్టీ రామారావు గారిని గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంస్కరణలు అభివృద్ధి సంక్షేమంతో పాటుగా అమరావతి రాజధాని పోలవరం నిర్మాణాలు పనులు ప్రారంభించి భవిష్యత్తుపై రాష్ట్ర ప్రజలకు నమ్మకం కలిగిస్తున్నారని ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీ తో పాటుగా గొప్ప దేశభక్తుడిగా యువతకి రాష్ట్రంలో ప్రేరణగా నిలుస్తున్నారని యువగళం ద్వారా పబ్లిక్ యూనివర్సిటీలో నాయకుడిగా మెరుగైన ఫలితాలు వచ్చి మంత్రిగా యువత కోసం అనేక ఉపాధి అవకాశాలను పరిశ్రమలను రాష్ట్రంలో వచ్చేటట్టుగా కష్టపడుతున్న నారా లోకేష్ గారు రాష్ట్రంలోని యువత భవిష్యత్తుకు నమ్మకం కలిగించే విధంగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నారని వేణుమాధవ్ అన్నారు 56% దేశ బీసీ ప్రజల కలలను ప్రధాని మోడీ ముందుకు తీసుకు వెళు తున్నారు దేశంలో 80 కోట్ల మంది ఉన్న బీసీల అన్ని రాజకీయ పార్టీల డిమాండ్ జన గణనలో కులగణన చేయాలని అంశంపై భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి క్యాబినెట్లో జనగణలో కుల గణాన చేస్తాము అని తీర్మానం చేయడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ ప్రధాని నరేంద్ర మోడీ గారికి మరియు వారి క్యాబినెట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో దేశంలోని అన్ని ప్రజాసంఘాలు బీసీ నాయకులు కలిపి ప్రధాన నరేంద్ర మోడీ గారిని ఘనంగా సన్మానిస్తామని ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే జాతీయ బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించి ప్రధాని నరేంద్ర మోడీ గారు చిత్తశుద్ధిని చాటుకున్నారని ఇప్పుడు గేమ్ చేంజర్ అయిన కులగణన అంశం ఎన్ డి ఏ తీసుకోవడం బీసీల పట్ల ఉన్న కమిట్మెంట్ కి ఎన్డీఏ ప్రభుత్వం నిదర్శనమని వేణుమాధవ్ అన్నారు మరిన్ని బీసీ డిమాండ్లు ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా సాధించకుండానే నమ్మకాన్ని బీసీ సంఘాలు ఉన్నాయని వేణుమాధవ్ అన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఫసల్ బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ చింతల రామచంద్రారెడ్డి



హైదరాబాద్ మే 26 (నగరనిజం న్యూస్ )కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఫసల్ బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ చింతల రామచంద్రారెడ్డి డిమాండ్ చేసారు. ఫసల్ బీమా కింద కేంద్రం ఇన్సూరెన్స్ ద్వారా రైతులకు నష్టం భరించేందుకు సిద్ధంగా ఉంది, కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడం లేదన్నారు.సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియా అమావేశం లో మాట్లాడుతూ ఎద్దేడిస్తే రైతులు ఎంతగా బాధపడతారో మనకు తెలుసు. రైతు ఏడిస్తే మన తెలంగాణ రాష్ట్రం కూడా బాధపడుతుంది.గతంలో కేసీఆర్ ప్రభుత్వం, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల దుస్థితిపై పట్టించుకోలేదన్నారు..ఈనాడు సుమారు 30 లక్షల టన్నులు వరిధాన్యం తడిసి పోయింది. ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.మహబూబ్నగర్ జిల్లాలో 51 ఏళ్ల గుగ్గులోత్ కిషన్, సూర్యపేట అన్నారం గ్రామంలో రైతు ఉప్పల వెంకన్న, జనగాం వెల్ది గ్రామంలో యాదగిరి వంటి రైతులు నష్టాల కారణంగా ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 442 మంది రైతులు చనిపోయారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి పంటకు 2320 రూపాయల ఎంఆర్పీ అందిస్తోంది. పంట కొనుగోలు ఖర్చు అంతా కేంద్రమే భరిస్తోంది.కానీ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులకు పని కల్పించకుండా, పంట కొనుగోలు సరిగ్గా జరపకుండా రైతులను ఇబ్బందిపెడుతోంది.కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ ఇస్తూ, 10 రకాల పంటలకు బోనస్ ఇస్తామని ప్రకటించింది.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఫసల్ బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు, రైతులను మోసం చేస్తున్నారు.ఫసల్ బీమా కింద కేంద్రం ఇన్సూరెన్స్ ద్వారా రైతులకు నష్టం భరించేందుకు సిద్ధంగా ఉంది, కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడం లేదని విమర్శించారు..పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సౌర విద్యుత్ వ్యవస్థలు, 24 గంటల కరెంట్, నీరు అందిస్తున్నారు, కానీ తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు కల్పించడం లేదు.మాన్సూన్ ముందస్తు హెచ్చరికలు వచ్చినా క్రాపింగ్ ప్లానింగ్ చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన ఆలోచన లేదు.రుణమాఫీ గురించి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక మాటలు చెప్పినా, ఎంత మందికి పూర్తిగా ఎంత రుణమాఫీ చేశారో చెప్పలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతులకు తీసుకున్న లోన్లపై వడ్డీ, చక్రవడ్డీ వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నారు, మళ్లీ లోన్ దొరకడం లేదు.రైతు బంధు, రైతు కూలీలకు వాగ్దానం చేసినట్లుగా నగదు ఇవ్వడం లేదు, ఎందుకు ఇవ్వలేదు?డబ్బులు లేవని చెబుతూ హామీలు, పథకాలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు.కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ముందు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక ఏవీ అమలు చేయకుండా రైతులను, మహిళలను, విద్యార్థులను, యువకులను మోసం చేసింది.ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తానన్న డిక్లరేషన్ కూడా అమలు చేయలేదన్నారు..రైతులు పండించిన ప్రతి పంట కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం మొత్తం నిధులు ఇస్తోంది.సుతిలి, సంచి, కాంటాకు, హమాలికి, ట్రాన్స్‌పోర్టేషన్, బ్యాంకులో మూడు నెలల కాలం వడ్డీ సహా అవసరమైన అన్ని డబ్బులు కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది.అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ 30 లక్షల టన్నుల ధాన్యం కొనకపోవడం, రైతుల జీవితాలతో చెలగాటం చేస్తోంది.పీఎం కుసుమ్ పథకం క్రింద 4000 మెగావాట్ల సౌరశక్తి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 30-40%, రాష్ట్ర ప్రభుత్వం 30% సబ్సిడీ ఇవ్వాలి. కాని దాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం భరించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం దీనిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తోందిని రామచంద్ర రెడ్డి దుయ్యబట్టారు.

## ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా పనిచేస్తా

- మహేశ్వరం డివిజన్ ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన జానకి రెడ్డి




మహేశ్వరం, మే 26, (నగరనిజం) :రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం డివిజన్‌కు నూతన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)గా జానకి రెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎసిపి జానకి రెడ్డి మాట్లాడుతూ, మహేశ్వరం డివిజన్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు న్యాయం త్వరగా అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని, పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచేందుకు పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. అంతేగాక నేరాల నియంత్రణ మహిళల భద్రత యువతలో చట్టపరమైన అవగాహన పెంచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలను సరఫరా చేసిన కంపెనీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన గిరిజన రైతులకు న్యాయం చేయాలి
- రాష్ట్ర డీజీపీకి బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర బృందం ఫిర్యాదు



హైదరాబాద్ మే 26 (నగరనిజం న్యూస్ ): తెలంగాణ డిజిపి కార్యాలయంలో డిజిపి జితేందర్ రెడ్డి నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన గిరిజన రైతులకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టాలని బీజేపీ మోర్చా రాష్ట్ర బృందం డీజీపీకి ఫిర్యాదు చేసింది.ములుగు జిల్లా వెంకటాపురం ఏజెన్సీ ప్రాంతాల్లో నకిలీ విత్తనాల వల్ల తీవ్రంగా నష్టపోయిన గిరిజన రైతులకు న్యాయం కల్పించాలంటూ, బీజేపీ మోర్చా రాష్ట్ర బృందం ఈరోజు రాష్ట్ర డీజీపీని కలిసి ఫిర్యాదు చేసింది.ఈ సందర్భంగా మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ "గత కొద్ది నెలలుగా SIMJANTA, HITECH, BAYER, SIBI వంటి కంపెనీలు నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన అనుమతులతోనే ఈ మోసాలు జరుగుతున్నాయి. నాణ్యమైన విత్తనాలపై భరోసా ఉంచిన గిరిజన రైతులు పూర్తిగా నష్టపోయారు. అప్పుల్లో కూరుకుపోయిన కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన విషాదకర ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇది కేవలం వ్యవసాయ విఫలత కాదు అమాయక గిరిజనులపై అవినీతి రాష్ట్ర ప్రభుత్వ కుట్ర. బాధ్యులైన కంపెనీలపై పీడియాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి. రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. భవిష్యత్తులో ఇటువంటి మోసాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలి," అని తెలిపారు.1. 3000 ఎకరాలు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి 800 వందల మంది గిరిజన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి మరియు చనిపోయిన 5 గురు రైతుల కుటుంబాలకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.2. నకిలీ విత్తనాలను సరఫరా చేసిన కంపెనీలపై మనీలాండరింగ్ యాక్ట్ , అలాగే యజమానులపై పీడియాక్ట్ కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.3. బాధ్యులైన ప్రభుత్వ అధికారులపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలి.4. భవిష్యత్తులో ఇలాంటి మోసాలు జరగకుండా నియంత్రణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చెసారు. "మంత్రి సీతక్క గారికి ఇసుక క్వారీలపై ఉన్న శ్రద్ధ, అందాల పోటీలపై ఉన్న ఆసక్తి గిరిజన రైతుల ఆత్మహత్యలపై ఏమాత్రం లేదని, వ్యవసాయ శాఖ మంత్రి కూడా స్పందించలేదని, ముఖ్యమంత్రి సమీక్షలు చేస్తున్నా, గిరిజన రైతుల విషయంలో పూర్తిగా విస్మరించారని, మంత్రివర్గంలో ఒక్క గిరిజన మంత్రిని కూడా నియమించని ఈ ప్రభుత్వ ధోరణి గిరిజనుల పట్ల అవమానకరంగా ఉంది," అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ST మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శ రవి నాయక్ నేనావత్,రాష్ట్ర కార్యదర్శి కుంజా సంతోష్,మహేష్ రూపావత్,బానోత్ అనూష,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముతాపురంలో టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

- కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలు మంత్రి పొంగులేటి చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలోకి



ఖమ్మం: మే 26, ( నగర నిజం ప్రతినిధి ): ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముతాపురం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నుంచి 30 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలోకి వస్తున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితుల వుతున్నారన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు,నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస్ పథకం కింద లోన్లు లాంటి అనేక పథకాలు అమలు చేస్తుందని ఆయన అన్నారు.పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన తెలిపారు.పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి తో రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు ,బొడ్డు బొందయ్య,మామిడి వెంకన్న తో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.బొలినేని వెంకన్న,బెల్లం వాసు,గుడిమెట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# సినీ సంగీత గాన మాధురి కార్యక్రమంలో మంగళగిరి సిద్ధ వైద్యులు గ్రాండ్ మాస్టర్ రెడ్ బెల్ట్ జి.వెంకట నరసయ్యకు ఘన సన్మానం

- సినీ సంగీత ప్రేక్షకులను అలరించిన గాన మాధురి



ఖమ్మం: మే 26, ( నగర నిజం ప్రతినిధి) :ఎస్కే అంజాద్ పాషా కల్చరర్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి భక్త రామదాస్ కళాక్షేత్రంలో తెలుగు , హిందీ మధుర గీతాల సినీ సంగీత గాన మాధురి కార్యక్రమంలో మంగళగిరి సిద్ధ వైద్యులు , గ్రాండ్ మాస్టర్ రెడ్ బెల్ట్ జి.వెంకట నరసయ్య ను ఘనంగా శాలువాలతో సత్కరించారు . అనంతరం గాయని గాయకులు అంజాద్ పాషా , జనార్ధన్ రావు జాఫర్ గణపతి రాజు ప్రకాష్ వ్యాఖ్యత జీ.రవీందర్ మాలతీ నాయుడు కీర్తన ఝాన్సీ తదితరులు ఆలపించి గాన మాధురి ప్రేక్షకులను అలరించి ఆకట్టుకున్నారు.

# పవన్ కుమార్‌కి జన్మదిన శుభాకాంక్షలు

- "వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. నరసింహ చారి"



మొయినాబాద్, మే 26(నగర నిజం) :చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు శ్రీ రంగరాజన్ స్వామి ప్రియ శిష్యుడు పవన్ కుమార్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. నరసింహ చారి పవన్ కుమార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# మేకల మృతితో విషాదంలో మునిగిన రైతులకు తోడుగా టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి,



ఖమ్మం: మే 26, ( నగర నిజం ప్రతినిధి ): ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు తండాలో విషాదం నెలకొంది. మేతకు వెళ్లిన సుమారు 75 మేకలు అనుమానాస్పద పరిస్థితుల్లో మృత్యువాత పడగా, స్థానిక గిరిజన రైతులపై తీవ్ర ప్రభావం పడింది. ఈ ఘటనతో రైతుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నాయి. మేకలు మృతి చెందడం వల్ల బాధిత రైతుల ఇళ్లలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ విషయాన్ని ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ వెంటనే గమనించి, పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బాధిత రైతులతో ఫోన్ ద్వారా మాట్లాడిన ఉపేందర్ రెడ్డి రైతులకు తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మూగజీవాల మృతిపై విచారం వ్యక్తం చేసిన ఉపేందర్ రెడ్డి ఈ దుర్ఘటనలో రైతులు ఎదుర్కొన్న నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

# కేటీఆర్ కార్యాలయంపై దాడి సరి అయినదికాదు

- టిఆర్ఎస్ చేవెళ్ల మాజీ ఇంచార్జ్ దేశమల్ల ఆంజనేయులు



మొయినాబాద్, మే 26(నగర నిజం): సిరిసిల్లలోని కేటీఆర్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని చేవెళ్ల టిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జ్ దేశంలో ఆంజనేయులు అన్నారు ఈ సందర్భంగా సోమవారము ఆయన హిమాయత్ నగర్ లో మాట్లాడుతూ అతిధి లేని కాంగ్రెస్ పాలన అభివృద్ధిలో ఉండే టీఆర్ఎస్ పార్టీని అనగా దొక్కడానికే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని అన్నారు రౌడీయిజ్యాన్ని గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు ఆరు గ్యారంటీలు అన్నారు అవి తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అంతంలోనే కొనసాగుతున్నాయని తెలియజేశారు విమర్శలు చేస్తూ తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయాలని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది కేసీఆర్ ప్రభుత్వంలోనేనని కేసీఆర్ ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్న పట్టించుకోని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదు అన్నా రూ సిరిసిల్ల సంఘటనను పూర్తిగా ఖండిస్తున్నామని ఆయన డిమాండ్ చేశారు ఇలాంటి సంఘటనలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# మోత్కుపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం..

- ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 26 నగరనిజం : మోత్కుపల్లి గ్రామంలో ప్రారంభమైన అండర్ డ్రైనేజీ పనులు గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మోత్కుపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం కోట్ పల్లి మండలం, మోత్కుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో అండర్ డ్రైనేజీ పనులను గ్రామ నాయకులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఖాజా పాషా, దుర్గంచెర్వు పాండు, మల్ల నర్సింలు, ప్రమోద్ కుమార్, బాబు, శ్రీకాంత్, రాములు, ఆనంద్, రామచంద్రయ్య, మల్లయ్య, శ్రీనివాస్, మహేష్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకంలో భాగంగా మొయినాబాద్ మండల పరిధిలో అమ్దాపూర్ మరియు కసింభౌలిలో ప్రత్యేక శిబిరం

- "ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ డా.దేవి రెడ్డి"



మొయినాబాద్, మే 26 (నగర నిజం): కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకంలో భాగంగా మొయినాబాద్ మండల పరిధిలో ఆమదాపూర్ మరియు కసింభౌలి గ్రామాలలో వారం రోజులపాటు 26.5.25 నుండి 01.6.25 వరకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ దేవి రెడ్డి మరియు పంచాయతీ సెక్రెటరీ కవిత పాల్గొన్నారు. ఉద్యాన కళాశాల ఓ.ఎస్.ఏ కళాధర్ బాబు మాట్లాడుతు రైతులకి వాల్యూ పంట మార్పిడి, విలువ ఆధారిత ఉత్పత్తులు మరియు సమగ్ర సస్యరక్షణ గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు విద్యార్థి దశలోనే సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు గ్రామంలో చేసే సేవా పలు సేవా కార్యక్రమాలు తెలియజేస్తూ సామాజిక చైతన్యం, మొక్కల నాటడం, రక్తదాన శిబిరం, క్షేత్ర సాయి ప్రదర్శన, పంటలపై చీడపీడల యాజమాన్యం పై పలు కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఇంటింటికి తిరిగి గ్రామంలో సర్వే నిర్వహించారు. ముఖ్యంగా గ్రామాన్ని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ పథకం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులు మరియు గ్రామ ప్రత్యేకాధికారి కళాశాల యాజమాన్యానికి, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్దాపూర్ అంగన్వాడీ టీచర్లు స్వర్ణలత ,సరస్వతి, కసింభౌలి టీచర్ కల్పన మరియు ఇతర బోధన సిబ్బంది ఎన్.ఎస్.ఎస్ ఇంచార్జ్ రజిత, రామకృష్ణ స్టూడెంట్ వాలంటీర్లు ప్రశాంత్,దినేష్ , జగదీష్, సాత్విక , స్వప్న, నవ్య అంగన్వాడీ టీచర్లు స్వర్ణలత సరస్వతి గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# భూభారతి చట్టానికి అనుగుణంగా భూముల సర్వేలు

- క్షేత్రస్థాయిలో వాస్తవికతను పరిశీలించి సర్వే నివేదిక అందజేయాలి
- శిక్షణ పొందుతున్న లైసెన్స్ సర్వేర్లకు శిక్షణ సామాగ్రి కిట్లను అందజేసిన కలెక్టర్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 26 నగరనిజం : వికారాబాద్ జిల్లాలో క్షేత్రస్థాయిలో వాస్తవికతను పరిశీలించి సర్వే నివేదికను అందజేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.సోమవారం మద్గుల్ చిట్టంపల్లి లోని డిపిఆర్సి భవనంలో 50 రోజుల పని దినాల్లో లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టానికి అనుగుణంగా భూముల సర్వే నిమిత్తం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి విడతలో వికారాబాద్ జిల్లాలో 151 మందికి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టంలో సర్వే నంబర్ల వారిగా సర్వేలు నిర్వహించి రైతుల ఇబ్బందిని తొలగించేందుకు లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా భూ సర్వే ప్రక్రియ కొనసాగించేందుకు సరైన శిక్షణను పొందాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ సమయంలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండేలా అవగాహన కల్పించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న సర్వేయర్లు భూభారతి చట్టంలోని భూ సర్వేలు నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలకు సంబంధించిన భూముల జోలికి వెళ్లకుండా, ప్రభుత్వ భూములను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణా సామాగ్రి కిట్లను కలెక్టర్ అందజేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, శిక్షణ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కేశవ్, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డినీ కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరిన భూక్యా సురేష్ నాయక్,



ఖమ్మం: మే 26, ( నగర నిజం ప్రతినిధి):బంజారా హిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎదులాపురం మున్సిపాలిటీ మరియు ఖమ్మం రూరల్ మండలం లోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తేగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న మంత్రి ధన్యవాదాలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్..

## ప్రజావాణికి హాజరయ్యే జిల్లా అధికారులందరూ సమయపాలన పాటించాలి

- ప్రజావాణికి 125 అర్జీలు
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 26 నగర నిజం : ప్రజావాణికి హాజరయ్యే జిల్లా అధికారులు సమయపాలన పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలసి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా అధికారులు సమయపాలన పాటిస్తూ తమ సిబ్బంది కూడా కార్యాలయ సమయానికి హాజరు అయ్యేవిధంగా మార్గదర్శకాలను సూచించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ, భూ సర్వే, పౌరసరఫరాలు, హౌసింగ్, పెన్షన్లు, గ్రామీణ, పోలీస్, పంచాయతీ రాజ్ కు సంబంధించి (125) అర్జీలు వచ్చాయి. ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## ఇదేనా ఇందిరమ్మ రాజ్యం ఇదేనా ప్రజా పాలన



- బిఆర్ఎస్ పార్టీ పాత గద్దె కూల్చేందుకు ఆర్ అండ్ బీ అధికారుల ప్రయత్నాలు.
- ఆందోళన దిశగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు..

ఖమ్మం: మే 26, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని కొత్త కొత్తూరు గ్రామంలో పాత గద్దె స్థానంలో తిరిగి నిర్మించిన బిఆర్ఎస్ పార్టీ గద్దెలను అర్ధ రాత్రి వేళ కూల్చేందుకు ఆర్ అండ్ బీ అధికారుల ప్రయత్నాలు.మూడు రోజుల క్రితమే ఏర్పాటు చేసిన పార్టీ జెండా గద్దె.అధికార కాంగ్రెస్ పార్టీ నేతల ఒత్తిళ్ల కారణంగానే అధికారులు గద్దె కూల్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నేతల ఆరోపణ..రోడ్డు పక్కన అన్ని గద్దెలు కూల్చి వేస్తే తమ పార్టీ దిమ్మె కూల్చి వేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదంటున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు..అలా కాకుండా కుట్ర పూరితంగా బిఆర్ఎస్ పార్టీ దిమ్మె కూల్చేందుకు ప్రయత్నిస్తే ఆందోళన తప్పదని హెచ్చరించ్చరిక..

## గుండెపోటుతో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ మృతి

- కుటుంబాన్ని పరామర్శించిన ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది..
- అంత్యక్రియలకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం అందజేత...





నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 26:తాండూరు ఎక్సైజ్ పోలీస్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుకు గురై మృతి చెందారు.అయన కుటుంబాన్ని తాండూరు ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది పరామర్శించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.నాగర్ కర్నూల్ కు చెందిన శ్రీనివాస్ తాండూరు ఎక్సైజ్ పోలీస్టేషన్ లో మూడు సంవత్సరాలుగా హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. రెండు రోజుల క్రితం స్వగ్రామానికి వెళ్లిన శ్రీనివాస్ మంగళవారం తాండూరుకు రావాల్సి ఉంది. ఉదయం బయల్దేరుతుండగా శ్రీనివాస్ కు ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంభీకులు మృతదేహాన్ని నివాసానికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న తాండూరు ఎక్సైజ్ అధికారులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీనివాస్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం డీసీ రంగారెడ్డి, వికారారాబాద్ ఈఎస్ ఆదేశాల మేరకు కుటుంబానికి ప్రభుత్వం తరుపున అంత్యక్రియల కోసం రూ.30వేలు ఆర్థిక సాయం అందజేశారని ఇన్చార్జ్ సిఐ కె.శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్ యూనియన్ నాయకులు రాజిరెడ్డి, అనంత్ రెడ్డి, నేతలు ఎల్. మురళీ, బాలరాజు, దామల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి ప్రెస్ క్లబ్ స్థలము, భవన నిర్మాణం కొరకు వినతి పత్రం

- జనసేన పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావుకి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మర్యాదపూర్వకంగా కలిసి అందజేత.





కూకట్పల్లి, మే 26,(నగరనిజం ప్రతినిధి) : కూకట్పల్లి ప్రెస్ క్లబ్ స్థలము భవన నిర్మాణం కొరకు జనసేన పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య,కార్యవర్గ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము, భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు,యూనియన్ మీటింగులు,సమస్యల గురించి చర్చించుకుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.ఇక్కడ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు.అలాగే విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు.ఈ నేపథ్యంలో ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,వి.సుజాత, మీడియా కన్వీనర్ దుర్గాప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి,ఈసీ మెంబర్ ప్రభాకర్ రెడ్డి,కర్ణ కుమార్, అనిల్ కిషోర్, బాబీ కాంత్, వినీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం కొరకు డిప్యూటీ తాసిల్దార్ వినయ్ కుమార్ కు వినతి పత్రం అందజేత



కూకట్పల్లి, మే, 26,(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య కార్యవర్గ సభ్యులతో కలిసి ఎమ్మార్వో కార్యాలయంలో ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణానికి కావాల్సిన ప్రభుత్వ భూమిలో స్థలాన్ని కేటాయించాలని డిప్యూటీ తహసిల్దార్ వినయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ వినతి పత్రంపై మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పై అధికారులను సంప్రదించి,త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.దీంతో డిప్యూటీ తాసిల్దార్ హామీపై ప్రెస్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,వి.సుజాత, మీడియా కన్వీనర్ దుర్గాప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి,ఈసీ మెంబర్ ప్రభాకర్ రెడ్డి,కర్ణ కుమార్, అనిల్ కిషోర్, బాబీ కాంత్, వినీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా కూకట్పల్లి ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన రవికిరణ్ రెడ్డికి శుభాకాంక్షలు

- కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి.




కూకట్పల్లి, మే, 26,(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి ఏసీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రవి కిరణ్ రెడ్డిని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్,అరవింద రెడ్డి,ఫణీంద్ర,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మైకేల్,రేష్మ,దేవ సహాయం,రవి,శేషగిరి నాయుడు,రాజు ముదిరాజ్,రామకృష్ణారెడ్డి,ప్రసాద్,కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంటమాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ను ప్రారంభించిన కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

- ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోండి.
- ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి.
- దోమలను లార్వా దశలోనే నియంత్రించాలి.



కూకట్పల్లి మే,26,(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి నియోజకవర్గం 114 కేపీహెచ్బీ కాలనీలో దోమలను లార్వా దశలోనే నియంత్రించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తెలియజేశారు.సోమవారం రోజు కెపిహెచ్బి కాలనీలో ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ ను ఆయన ప్రారంభించారు.ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఎంటమాలజి సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ దోమలను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఎ ఈ సోనీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ :-మేడ్చల్ మున్సిపాలిటీ ,2వ వార్డు (అత్వెలి) కి చెందిన గోగికర్ లక్ష్మణ్ కు వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ 85,500/- రూపాయల చెక్ ని (మాజీ మంత్రి) మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదగా లబ్దిదారునికి అందచేశారు ఈ కార్యక్రమం లో మేడ్చల్ బి ఆర్ ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, బి ఆర్ ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మండల రవి కుమార్, 2వ వార్డ్ అధ్యక్షుడు మండల ఈశ్వరయ్య,మేడ్చల్ ముప్సిపాలిటీ పార్టీ బి.ఆర్.యస్ నాయకుడు చంద్ర శేఖర్ ,దేవ రాజ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు... అండగా ఉంటాం

- మంగళ్ రాజు అకాల మరణం తీరని లోటు
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జెర్కోని రాజు
- మంగళ్ రాజు కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం
- జెర్కోని రాజు చర్య పట్ల వెల్లువెత్తిన అభినందనలు



ఇబ్రహీంపట్నం, మే 26 ( నగరనిజం) : ఆపదలో ఉన్న కుటుంబాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన మంకాల రాజు ( మంగళ్ రాజు ) ఇటీవల అకాల మరణం పొందాడు. స్నేహితుని మరణంతో చలించిన బీఆర్ఎస్ నేత జెర్కోని రాజు సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి, వారి పిల్లల చదువుల నిమిత్తం రూ.50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జెర్కోని రాజు మాట్లాడుతూ... మంగళ్ రాజు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజు ప్రతి ఒక్కరితో ఎంతో ప్రేమతో ఆప్యాయతతో మెలిగేవాడని గుర్తు చేశారు. తన చిన్నానాటి నుండి ఇద్దరం కలిసిమెలిసి ఉండేవారమని గుర్తు చేశారు. ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారు ఎవ్వరూ కూడా అధైర్య పడొద్దని తమ వంతుగా అండగా నిలుస్తానని చెప్పారు. కష్టాల్లో,ఆపదలో ఉన్నవారికి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి చేదోడు,వాదోడుగా ఉంటానని చెప్పారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తుందన్నారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాన్ని మానవతావాధులు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజు కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఎవరైనా ఆదుకోవాలని అన్నారు. కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. పిల్లల పై చదువుల నిమిత్తం కూడా సహాయ,సహకారాలు అందిస్తానన్నారు. పేదల కష్టసుఖాల్లో తోడు,నీడగా అండగా నిలుస్తున్న జెర్కోని రాజును పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, గణేష్, నూకల అశోక్, ప్రవీణ్, శ్రీకాంత్, భాను, జెలెందర్, సాయికిషోర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం / నగరనిజం : మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, పట్నం శివశంకర్, పొగాకు స్వామి, కొట్టముల శ్రీశైలం, గట్టు జంగయ్య, హనుమంత్, సెక్రటరీ రవి, పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

- నిజమైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు
- ఆరుట్ల బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం రాము



ఇబ్రహీంపట్నం, మే 26 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు సరైన నిబంధనలు పాటించి నిజంగా ఇల్లు లేని పేదవాళ్ళను గుర్తించాలని ఆరుట్ల బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం రాము కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో నిజమైన నిరుపేదలకు ఇల్లు లేని వారందరికీ సొంత ఇంటి స్థలం ఉండి ఇతరుల ఇండ్లల్లో అద్దెకు ఉంటున్న వారికి మొదటగా ప్రాధాన్యత కల్పించాలన్నారు. నిజమైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించకుండా కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇండ్లను మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూడా వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను గులాబీ జెండా కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# ‘ పేదోడి సొంతింటి కల సాకారం ‘

- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు
- పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు
- ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు
- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్



ఇబ్రహీంపట్నం, మే 26 ( నగరనిజం) : పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని,ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, మరో వెయ్యి ఇళ్లు అదనంగా ఇచ్చేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు అంధించడం జరుగుతుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరీ కారణంగా అభివృద్ధి పూర్తిగా వెనకబడిపోయిందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని వివరించారు. గత పదేళ్ళలో ఏ ఒక్కరికీ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడిపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకునప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ యొక్క లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజల కోసం అనునిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఈ సందర్భంగా ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.

# అర్హులకు రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరు చేయాలి

- నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి
- ఆరు గ్యారెంటీలతో మోసం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి
- మంచాల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు చీరాల రమేష్



ఇబ్రహీంపట్నం, మే 26 ( నగరనిజం ) : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, రైతు సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మంచాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్ దుయ్యబట్టారు. నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఎన్నికల్లో అమలు కానీ, సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. రైతుభరోసా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని చెప్పి మూడు ఎకరాల వరకే పరిమితం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. 420 హామీలు, ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కావొస్తున్నా ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. కేవలం ఉచిత బస్సు పథకం తప్ప ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చేయూత ద్వారా వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల చొప్పున అధికారంలోకి రాగానే పెంచి ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ పాత విధానాన్నే కొనసాగించడం శోషనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఆసరా ఫించన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలన్నారు. ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# నేడు అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని రైతు వేదికలో రైతు నేస్తం

అబ్దుల్లాపూర్ మెట్, మే 26 (నగరనిజం) :అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ఈ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ రూపంలో నిర్వహించబడింది.వానాకాలం సాగుకు సమాయత్తం అంశంపై ఈ సమావేశం జరిగింది. వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై వానాకాలం పంటల ప్రణాళిక, పంటల పరిరక్షణ, సాంకేతికతలపై చర్చించారు.రైతుల అవసరాలను గుర్తించి సమాధానాలు అందించడమే లక్ష్యంగా ఈ సమావేశం కొనసాగింది.

# దళిత రత్న అవార్డులు అందుకున్న తెలంగాణ దండోరా నాయకులు

## ఇటుక రాజు మాదిగ, మీసాల రామన్న లకు ప్రత్యేక ధన్యవాదాలు: అవార్డు గ్రహీతలు.







నగర నిజం, సికింద్రాబాద్, మే 26: గత కొన్ని దశాబ్దాలుగా దళిత జాతి, మాదిగ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని, మా శ్రమను గుర్తించి, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా, దళిత రత్న అవార్డులను అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అవార్డు గ్రహీతలు అన్నారు. సోమవారం హైదరాబాద్ నగరంలోని దళిత రత్న అవార్డులను దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి ఆంజనేయులు, మంతటి గోపి, తెలంగాణ దండోరా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఈదునూరి నాగమణి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు గంగారం భీమ్ రాజ్ మాదిగ, తెలంగాణ దండోరా యువసేన రాష్ట్ర కన్వీనర్ తుంగ శ్యాంసుందర్, తెలంగాణ దండోరా హైదరాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు దొమ్మాటి నాగమణి లకు జయంతి ఉత్సవాల చైర్మన్ ఇటుక రాజ్ మాదిగ చేతుల మీదుగా అవార్డులను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ... దళిత రత్న అవార్డులు రావడంపై మాపై మరింత బాధ్యత పెరిగిందని, సంఘం జాతి ప్రయోజనాల కోసం పోరాటం చేస్తామని తెలిపారు. తమకు దళిత రత్న అవార్డు ఇచ్చిన, మహనీయుల జయంతి ఉత్సవాల చైర్మన్ ఇటుక రాజు మాదిగ కి, దళిత రత్న అవార్డులు రావడం కోసం ఎంతో కృషి చేసిన తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రామన్న కి, తెలంగాణ దండోరా నాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా గౌరవ అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, తెలంగాణ దండోరా స్టూడెంట్ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# సువిద్యా స్కూల్ సమ్మర్ క్యాంప్ స్కేటింగ్ చాంపియన్షిప్ 2025లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేత




నాగోల్/ నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధిలోని రాక్ టౌన్ కాలనీలోని సువిద్య స్కూల్ 21 సెంచరీ లో సువిద్యా స్కేటింగ్ ఛాంపియన్స్ క్లబ్, శక్తి స్కేటింగ్ ఛాంపియన్స్ క్లబ్,సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నాడు సువిద్యా సమ్మర్ క్యాంప్ స్కేటింగ్ చాంపియన్షిప్ 2025లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్వాన్ సువిద్య చైర్మన్ అండ్ కరస్పాండెంట్ కిసాన్ కుటిర్ ఆర్గానిక్ సీఈవో, శ్రేష్ట టీన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అండ్ ఐఫోకస్ మిషన్ సెక్రటరీ దేవేంద్ర వర్మ, విశిష్ట అతిథిలుగా సువిధ్యా స్కూల్ డైరెక్టర్ అనుష, సువిద్య స్కూల్ ప్రిన్సిపల్ వేదవతి విలాస కవి పాల్గొని విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజేతలకు అభినందనలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా చాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు తీసుకెళ్తామని అన్నారు. చదువుతో పాటు క్రీడలు ఎంతో విద్యార్థులకు దోహదపడతాయని అన్నారు. శారీరక మానసిక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. వీరు ఇలానే విజయాలు సాధిస్తూ జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. ముఖ్యంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు, సువిద్యా స్కేటింగ్ చాంపియన్స్ క్లబ్ కోచ్, శక్తి స్కేటింగ్ ఛాంపియన్స్ క్లబ్ ఫౌండర్ శ్రీకాంత్ చారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విన్నింగ్ టీం ఆధ్వర్యంలో చేసిన అన్విల్లింగ్ కార్యక్రమంలో బెంజ్‌కార్‌ను కైవసం చేసుకున్న శ్రీనివాస్ వడ్డెమాను, శివాని దంపతులు







కొత్తపేట్ /నగర నిజం : కొత్తపేట్ డివిజన్ పరిధిలోని న్యూ నాగోల్ ఈషా గార్డెన్స్ లో వెస్టీజ్ వీక్లీ మీటింగ్ లో భాగంగా విన్నింగ్ టీం ఆధ్వర్యంలో బెంజ్ కార్ అన్విల్లింగ్ ఆదివారం నాడు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన పురుషోత్తమ దాసు, పూర్ణిమా దంపతులు, విన్నింగ్ టీం డియుసిడి లీడర్స్ ఈ అన్విల్లింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్విల్లింగ్ లో శ్రీనివాస్ వడ్డెమాను, శివాని వడ్డెమాను దంపతులు బెంజ్ కారును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు శ్రీనివాస్ వడ్డెమాను శివాని వడ్డెమాను దంపతులకు అభినందనలు తెలిపారు. శ్రీనివాసును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఆయన జీవితం లో ఎన్నో కష్టాలు పడి జీవితంలో ఒక ఉన్నత స్థానానికి చేరుకున్నారని పేర్కొన్నారు. ఐదేళ్ల పాటు నిరంతరాయంగా కృషి చేశారని ఎన్నో వడదుడుకులు అవమానాలు తట్టుకొని ఈ స్థాయికి చేరుకోవడం, ఈరోజు మెర్సిడిస్ బెంజు కైవసం చేసుకోవడం చాలా గొప్ప విషయం అని అన్నారు. అనంతరం శ్రీనివాస్ దంపతులు మాట్లాడుతూ తనకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వెస్టీజ్ లో ఒక ఐదేళ్ల క్రితం సాదాసీదా జీవితం తో కెరియర్ స్టార్ట్ చేసి ఈరోజు ఒక బెంజ్ కార్ కైవసం చేసుకునే స్థాయికి చేరుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కృషి చేస్తే ఎవరైనా విజయం సాధించవచ్చని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు గెలుపు దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. అలుపెరుగ కుండా కృషి చేస్తే విజయం మీ సొంతమవుతుందని అన్నారు.

# గండి చెరువు గ్రామంలో రైతు ముంగిట శాస్త్రవేతలు





అబ్దుల్లాపూర్ మెట్, మే 26 (నగరనిజం) :ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయంలోని రైతు ముంగిట శాస్త్రవేతలు ప్రోగ్రామ్ లో భాగంగా డా. వి. సునీత ( సీనియర్ శాస్త్రవేత్ర) మరియు డా. యం. రాజశేఖర్ ( కీటక శాస్త్రవేత ) పాల్గొని రైతులకు రాబోయే వానాకాలం పంటలలో యాజమాన్యం గురించి గండి చెరువు గ్రామం, అబ్దుల్లాపూర్ మెట్ మండలం రంగారెడ్డి జిల్లాలోని రైతులకు వివరించారు. కార్యక్రమం వ్యవసాయం లో పట్టించాల్సిన పద్ధతులను వివరించారు. అంతేకాకుండా సంప్రదాయ పంటలతో పాటు ఇతర వాణిజ్య పంటలు సాగు చేసి రైతులు ఆర్థికంగా వృధి చెందాలన్నారు. ఇతర అంశాలైన, ముఖ్యంగా తక్కువ యూరియా వాడకం, రసాయన పురుగు మందులు వాడడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సమర్ధ నీటి వినియోగం, అట్టవి వ్యవసాయం, విత్తన మరియు నేల శుద్ధి, పంట మార్పిడి, రైతులు ఎవి కొన్న రసీదులు జాగ్రత పర్చుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో A JMC వైస్ ఛైర్మన్ భాస్కర్ ఛారి తుర్క యాంజల డైరెక్ట్ రు J క్రిష్టా రెడ్డి రఘుపతి ( వ్యవసాయ విస్తరణ అధికారి) ఇతర గ్రామ ప్రతినిధులు మరియు రైతులు, యువకులు పాల్గొన్నారు. తప్పకుండా ఒక బస్తా యూరియా తక్కువ వాడుతాం అని ప్రతిజ్ఞ రైతులతో శాస్త్రవేత్ర చేయించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE